## క్లుప్తంగా

### తుమ్మల నివాళి..



నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ బాలాజీనగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు యల్లంపల్లి హనుమంతురావు తల్లి వరమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆదివారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఏలూరి శ్రీనివాసరావు, కొంగర జ్యోతిర్మయి తదితరులు ఉన్నారు.

### కూనంనేని పరామర్శ



పరామర్శిస్తున్న సాంబశివరావు

ఖమ్మంమయూరిసెంటర్: అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాంను ఆదివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పరామర్శించారు. సలాం నివాసానికి వెళ్లిన కూనంనేని ఆయన ఆరోగ్య క్షేమ సమాచారం తెలుసుకుని, విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జమ్ముల జితేందర్‌రెడ్డి, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఎస్‌కె.చానా, జ్వాల నరసింహారావు, డి.సురేష్, నాగేశ్వరరావు, మాల కొండయ్య, డాక్టర్ ఖాసీం పాషా, ముజామ్మిల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

నేలకొండపల్లి: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 29న చేపట్టిన మెగా రక్తదాన శిబిరంను విజయవంతం చేయాలని ఎస్సై పి.సంతోష్ సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. వారోత్సవాల సందర్భంగా ఖమ్మం రూరల్ సబ్‌డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టినట్లు, తలసేమియా వ్యాధిగ్రస్తులకు అందించేందుకు రక్తదాన శిబిరంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు.

### సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

కామేపల్లి: కామేపల్లి మండలంలో సీసీఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని టీడీపీ ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కొండబాల కరుణాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అప్పారావు, సత్యనారాయణ, అశ్వినికుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

### జీతాలు లేక తిప్పలు



మాట్లాడుతున్న మల్లయ్య

రఘునాథపాలెం: గ్రామ పంచాయతీ సిబ్బందికి వెంటనే జీతాలు చెల్లించి కష్టాల్లో ఉన్న వారి కుటుంబాలను ఆదుకోవాలని పంచాయతీ వర్కర్ల యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పిట్టల మల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని రేగులచలకలో జరిగిన మండల పంచాయతీ వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. పంచాయతీల్లో కొత్తగా వచ్చిన పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బందిని ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే జీతాలు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు రాందాస్, మండల అధ్యక్షుడు బానోత్ మంగీలాల్, లింగయ్య, రాము, మధు, ఉపేందర్, వీరయ్య, జాన్, విజయలక్ష్మి, విజయ, శ్రీను, సైదులు, లాలు, కృష్ణ పాల్గొన్నారు.

### నగరంలో సినిమాలు

| | |
|---|---|
| తిరుమల | దేవర: పార్ట్ 1 |
| వినోద | వెనమ్ |
| సాయిరాం | విశ్వం |
| ఆదిత్య | రాధేకృష్ణ |
| శ్రీనివాస | లగ్గం, |
| | వేట్టయన్: ద హంటర్ |

\- ఖమ్మం గాంధీచౌక్

# సర్వేతో మారుతున్న లెక్కలు

## 43వ డివిజన్‌లో అసెస్‌మెంట్ల లెక్కింపు వేగవంతం

- మరో మూడు రోజుల్లో పూర్తికానున్న కొలతలు
- ఏజెన్సీ సర్వే నివేదిక ఆధారంగా పరిశీలించనున్న కేఎంసీ అధికారులు



సర్వే చేస్తున్న ప్రైవేట్ ఏజెన్సీ బాధ్యులతో కేఎంసీ సిబ్బంది

ఖమ్మంమయూరిసెంటర్: క్షేత్ర స్థాయిలో కొంతమంది సిబ్బంది చేతివాటం కారణంగా నగర పాలక సంస్థకు ఆస్తి పన్నుల ద్వారా వచ్చే ఆదాయంకు భారీగా గండి పడుతుంది. ఆస్తిపన్ను చెల్లింపు విషయంలో భవన యజమానులు కొంతమంది సిబ్బందితో కలిసి కుమ్మక్కై అధికారులను పక్కదారి పట్టించి పన్నులు తక్కువగా వచ్చేలా అసెస్‌మెంట్ల కొలతలను వేశారు. మరి కొంతమంది యజమానులు అనుమతులు లేకుండానే భవనాలు నిర్మించడం, అనుమతులు తీసుకున్న వాటికి అదనంగా నిర్మాణాలు చేపట్టి అసెస్‌మెంట్ లెక్కల్లో చూపించకుండా పన్ను ఎగరవేస్తున్నారు. దీంతో కోట్లాది రూపాయల ఆదాయంను కేఎంసీ కోల్పోతుందన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నగరంలో ఉన్న ప్రస్తుత నిర్మాణాలు, యజమానులు తీసుకున్న అనుమతులకు సంబంధించి సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. దీని ద్వారా పన్ను ఎగవేతదారులను కనిపెట్టడంతో పాటు ఆదాయం పెంచుకునే అవకాశం ఉందని మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య భావించారు.

**పైలట్ ప్రాజెక్ట్‌గా 43వ డివిజన్..**

కేఎంసీ పరిధిలో 60 డివిజన్లు ఉండగా ఒకేసారి అన్ని డివిజన్లను కాకుండా ఎక్కువ భవనాలు ఉన్న డివిజన్‌ను అధికారులు ఎంపిక చేశారు. వ్యాపార, సాధారణ నివాసాల భవనాలు ఉన్న 43వ డివిజన్‌ను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. ఆ డివిజన్‌ను గూగుల్ మ్యాప్ ద్వారా పరిశీలిస్తూ డివిజన్‌లో ఉన్న ప్రతీ ఇంటికి జియో ట్యాగింగ్ చేస్తూ.. సర్వే చేస్తున్నారు. ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలు, దానికి సంబంధించిన అనుమతులు, ప్రస్తుతం చెల్లిస్తున్న ఆస్తి పన్ను వివరాలను ఈ సర్వే ద్వారా సేకరిస్తున్నారు.

**సర్వే జరుగుతోంది..**



అనుమతులు లేని భవనాలను గుర్తించడంతో పాటు అసెస్‌మెంట్ల కొలతలను మరోసారి లెక్కించేందుకు ప్రైవేటు ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించాం. 43వ డివిజన్‌ను పైలట్‌గా ఎంచుకొని ఏజెన్సీతో సర్వే చేయిస్తున్నాం. వారు సర్వే చేసిన తర్వాత మరోసారి మా సిబ్బంది లెక్కలు కడుతారు. రెండు నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతానికి డివిజన్‌లో సర్వే కొనసాగుతుంది.

\- అభిషేక్ అగస్త్య, కమిషనర్, కేఎంసీ

**ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా సర్వే..**

జియో ట్యాగింగ్ చేయడం, నేరుగా అసెస్‌మెంట్ వద్దకు వెళ్లి పరిశీలించడం వంటి బాధ్యతలను అధికారులు ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించారు. గత సోమవారం ఏజెన్సీ బాధ్యులు అధికారులకు ప్రతిపాదనలు చూపించగా.. వాటిని పరిశీలించి, సర్వే చేసేందుకు అనుమతులు ఇచ్చారు. ఇప్పటికే సగం సర్వే చేసిన ఏజెన్సీ నిర్వాహకులు మరో రెండు మూడు రోజుల్లో పూర్తి చేసి, నివేదికలను కేఎంసీ అధికారులకు అప్పగించనున్నారు. డివిజన్‌లో ప్రతీ భవనాన్ని జియోట్యాగ్ చేస్తూ సర్వే చేస్తుండడంతో డివిజన్‌లో ఉన్న ప్రతి నిర్మాణం లెక్క తేలనుంది.

**పెరుగుతున్న సంఖ్య..?**

ఏజెన్సీ నిర్వాహకులు మూడు రోజులుగా 43వ డివిజన్‌లో చేస్తున్న సర్వేతో పలు విషయాలు బయటపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ డివిజన్‌లో రెవెన్యూ విభాగం లెక్కల ప్రకారం ప్రస్తుతం ఆస్తి పన్ను చెల్లిస్తున్న అసెస్‌మెంట్లు సుమారు 400కు పైగా ఉన్నట్లు చెప్తున్నారు. అయితే ఏజెన్సీ చేసిన సర్వేలో 900 వరకు భవనాలు గుర్తించినట్లు తెలుస్తోంది. ఇక కొలతలు కూడా ఉన్న వాటి కన్న తక్కువగా వేయించినట్లు సమాచారం. ఈ సర్వే ద్వారా ఈ డివిజన్‌లో అసెస్‌మెంట్లు భారీగా పెరుగుతున్నాయని, సర్వే పూర్తి అయితే ఈ ఒక్క డివిజన్ నుండే ఆదాయం కూడా భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సర్వే పూర్తి అయిన తర్వాత అసెస్‌మెంట్ నెంబర్ తీసుకోని వారికి, కొలతలు తప్పుగా నమోదు చేసుకున్న వారికి అధికారులు నోటీసులు పంపించనున్నట్లు సమాచారం.

## ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేయాలి



మాట్లాడుతున్న రంగారెడ్డి

ఖమ్మంమయూరిసెంటర్: రైతుల అన్ని పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించి, ఆ పంట ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏఐపీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఏఐపీకేఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను విస్తృతంగా ఏర్పాటు చేయలని, మార్కెట్‌లో దళారుల అక్రమ దోపిడీని అరికట్టాలని, తేమ పేరుతో ధర తగ్గించకుండా చూడాలన్నారు. అకాల వర్షాలకు తడిచిన పత్తి, వరి, మొక్కజొన్నలను మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులు అకాల వర్షాలకు తడవకుండా టార్పాలిన్‌లు ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 3 వరకు మండల కేంద్రాల్లో, నవంబర్ 4న జిల్లా కేంద్రంలో ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాశం అప్పారావు, కోశాధికారి కేలోత్ లక్ష్మణ్, నాయకులు తేజ తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న దయాకర్‌రెడ్డి

ఖమ్మంవన్‌టౌన్/ తిరుమలాయపాలెం: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లోని లబ్ధిదారులకు దయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అందించారు. ఈ కార్యక్రమంలో చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జడల నగేష్ గౌడ్, పంతులు నాయక్, మద్ది కిషోర్ రెడ్డి, అశోక్ నాయక్, ప్రతాపనేని రఘు, నవీన్, కృష్ణ తదితరులున్నారు.

### హెచ్‌ఎం మృతికి సంతాపం

ఖమ్మం సహకారనగర్: రిటైర్డు హెచ్‌ఎం బండారు విద్యాసాగర్ ఆదివారం మృతి చెందగా పలువురు సంతాపం ప్రకటించారు. పెన్షన్‌దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పరిశ పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి కన్నెకంటి కృష్ణమూర్తి, ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు తదితరులు సంతాపం ప్రకటించిన వారిలో ఉన్నారు.

### వేతనాలు ఇప్పించండి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో వాటర్ వర్క్స్‌లో పనిచేస్తున్న కార్మికులకు తొమ్మిది నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, వేతనాలు ఇప్పించేందుకు చొరవ చూపించాలని వర్కర్లు ఆదివారం కార్పొరేటర్ బీజీ క్లెమెంట్‌కు వినతిపత్రం అందజేశారు. పబ్లిక్ హెల్త్ విభాగాన్ని కార్పొరేషన్‌లోకి విలీనం చేసిన తర్వాత తమ వేతనాలు సక్రమంగా చెల్లించడం లేదన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, రామంజనేయులు, కార్మికులు మహేష్, నవీన్, ఉపేందర్, వీరభద్రరావు, అజయ్ ఉన్నారు.

### మార్మోగిన కీర్తనలు



పూజలు చేస్తున్న భక్తులు

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని భక్తరామదాసు ధ్యాన మందిరంలో శ్రీరామ, రామదాసు కీర్తనలు మార్మోగాయి. చెన్నైకు చెందిన భక్తులు వెంకటవరదన్ గురువు నేతృత్వంతో ఆదివారం మందిరం కచేరీ నిర్వహించారు. తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వాడిన బావి, ఆడిటోరియంను పరిశీలించారు. అనంతరం రామదాసు, త్యాగయ్య, అన్నమయ్య కీర్తనలతో నిర్వహించిన కచేరీ విశేషంగా ఆకట్టుకుంది భక్తులకు గ్రామానికి చెందిన భక్తరామదాసు విద్యుత్ కళాపీఠం ప్రతినిధి పెండ్యాల గోపాలకృష్ణమూర్తి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో పూజారి సౌమిత్రి రమేష్, పురాణం దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

### కూచిపూడి నృత్యంలో ప్రతిభ



ప్రశంసాపత్రం అందుకుంటున్న మాన్వి

ఖమ్మంఅర్బన్: నగరానికి చెందిన ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీలో దంతవైద్య ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకటేశ్వరరావు, డాక్టర్ అనితరావు దంపతుల కుమార్తె శ్రీ మాన్వి కూచిపూడి నాట్య ప్రదర్శనలో ప్రతిభ చాటింది. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మాన్వి నాట్య ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించి ప్రశంసాపత్రం జ్ఞాపికను అందుకుంది. గానాలయం నిర్వహిస్తున్న వింటేజ్ హెరిటేజ్ టూర్‌లో భాగంగా దేశ వ్యాప్తంగా 36 నగరాల్లో జరుగుతున్న ప్రదర్శనలో ఆదివారం మొదటి ప్రదర్శన హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నాట్య గురువు డాక్టర్ ఎస్‌పీ భారతి, మాజీ డీఆర్‌డీఓ, శాస్త్రవేత్త, రచయిత పీ.రాఘవేంద్ర రావు మాన్వికి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు.

### ఐక్యతను దెబ్బతీసేందుకే వర్గీకరణ

రఘునాథపాలెం: ఎస్సీ కులాల ఐక్యతను దెబ్బతీసి అంబేడ్కర్ రాసిన రాజ్యాంగ సిద్ధాంతాన్ని రూపుమాపే కుట్రే ఎస్సీ వర్గీకరణ అని మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొట్టె సుధాకర్ ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మాలమహానాడు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవంబర్ 24న హైదరాబాదులో జరిగే వర్గీకరణ వ్యతిరేక బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అంతోటి బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా ఈర్లాల లలితారావు, ఉపాధ్యక్షులుగా క్వీంటాల దానయ్య, దామల బాబురావు, కొర్లపాటి చెన్నయ్య, సుదర్శనం, కార్యనిర్వాహక అధ్యక్షునిగా పేరం ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా కందుల వెంకటేశ్వర్లు, ఈర్లాల కృష్ణ, గౌరవ సలహాదారులుగా ప్రసాద్, కొర్లపాటి రామారావు, శ్యాం సుందర్ ఎన్నికయ్యారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌ఆర్ అండ్ బీజీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల 1979–82 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కళాశాల సెమినార్ హాల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సమావేశ కన్వీనర్ గద్దం రాజశేఖర్ మాట్లాడుతూ.. కళాశాల చదువు తమ జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. సామినేని నాగేశ్వరరావు, రామానుజరావు, సతీష్, భవాని, శేఖర్ రాజు, ఖాదర్, నర్సింహారావు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

# కార్యకర్తల బలంతోనే పదవి..

- వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ సభ్యుడు గోపాల్‌రెడ్డి
- కష్టపడిన వారికి సముచిత స్థానం: ఎమ్మెల్యే కోరం కనకయ్య



గజమాలతో ఎమ్మెల్యే కనకయ్య, గోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

కామేపల్లి: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బలంతోనే తనకు రాష్ట్ర స్థాయిలో పదవి దక్కిందని తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ సభ్యుడు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాతలింగాల గ్రామంలో గోపాల్‌రెడ్డి కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యాన పూల గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని పార్టీ అభివృద్ధికి, కార్యకర్తలకు అండగా నిలవడంతో పాటు రైతులు పడే కష్టాలు తెలిసిన నాయకుడు గోపాల్‌రెడ్డి అని అలాంటి నాయకుడికి రాష్ట్ర స్థాయిలో సీఎం రేవంత్‌రెడ్డి పదవి ఇచ్చి సముచిత స్థానం ఇచ్చారన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో పదవులు వస్తాయన్నారు. అనంతరం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. తనకు అన్ని వేళలా అండగా నిలిచిన ఎమ్మెల్యే కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే కనకయ్య గోపాల్‌రెడ్డితో కలిసి కొత్తలింగాల శ్రీ కోటమైసమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం క్రాస్ రోడ్డులోని దివంగత రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి పాతలింగాల గ్రామానికి ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీ చరణ్‌రెడ్డి, మద్దినేని రమేష్‌బాబు, భూక్యా సుజాత, ధనియాకుల హన్మంతరావు, మేకల మల్లిబాబుయాదవ్, ధరావత్ అనురాధ, లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, దమ్మలపాటి సత్యనారయణ,గుజ్జర్లపూడి రాంబాబు,దొడ్డ వేణు, కొమ్మినేని శ్రీనివాసరావు,రెడబోతు గోపీరెడ్డి, దేవండ్ల నాగేశ్వరరావు, రామకృష్ణ, చల్ల మల్లయ్య, మాలోత్ సరిరాంనాయక్, మేకపోతుల మహేష్‌గౌడ్, బానోత్ నరసింహానాయక్ పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి



మాట్లాడుతున్న కృష్ణారావు

ఖమ్మం మామిళ్లగూడెం: కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మంలోని అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి ప్రతీ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల స్థలం, అమరవీరుల కుటుంబాలకు రూ.25 వేలు పింఛన్ తదితర ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య, నాయకులు పగడాల నరేందర్, బచ్చల పద్మాచారి, ఉమాయాదవ్, లింగబోయిన సతీష్, వరలక్ష్మి, ఎస్‌డి. బురాన్, శ్రీనివాస్‌నాయక్, ఆసిఫ్, విజయకుమార్, వసీం, నవీన్, అనంతలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, జయ తదితరులు పాల్గొన్నారు.

## డీఏ ప్రకటనపై పునఃసమీక్షించాలి



ఖమ్మంరూరల్: మండల కమిటీకి ఎన్నికైన నవీన్‌కుమార్, మహేష్



కామేపల్లి: అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు

ఖమ్మంరూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఇప్పుడు ప్రకటించిన ఒక డీఏ ప్రకటన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ.నాగేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం జలగంనగర్‌లో జరిగిన సంఘం మండల సమావేశంలో వారు మాట్లాడుతూ... పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని చెప్పిందన్నారు. సీపీఎస్‌కు బదులుగా యూపీఎస్ తీసుకురావడం మసిపూసి మారేడు కాయ చేయడమేనన్నారు. అనంతరం రూరల్ మండల నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నార్ల నవీన్‌కుమార్, ఫణితి మహేష్‌లను ఎన్నుకున్నారు. మహాసభలో యూటీఎఫ్ నాయకులు నవీన్, మహేష్, నర్సింగరావు, వెంకటేశ్వరరావు, కృష్ణారావు, మంగీలాల్, శ్రీనివాసరావు ఉన్నారు.

**టీఎస్‌యూటీఎఫ్ కమిటీ ఎన్నిక**

కామేపల్లి: టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్లమోతు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జక్కుల వెంకటేశ్వర్లులతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే వరకు శక్తివంచన లేకుండా తమ వంతుగా పని చేస్తామన్నారు.

**ఒక్క డీఏ ప్రకటన విచారకరం**

రఘునాథపాలెం: ఐదు వాయిదాల కరువుభత్యం (డీఏ) పెండింగ్‌లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే విడుదల చేయడం విచారకరమని, ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన తక్షణమే బకాయిపడిన మూడు వాయిదాల డీఏ విడుదల చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారని పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కేశవరావు, సైదబాబు అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలన్నారు. నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటకిషోర్, సురేష్, తిరుపతిరావు ఉన్నారు.

## డిప్యూటీ సీఎంకు వినతులు



ఖమ్మం సహకారనగర్: వినతిపత్రం సమర్పిస్తున్న వీఆర్వోల సంఘం అధ్యక్షుడు ఉపేంద్రరావు



ఖమ్మంఅర్బన్: శుభాకాంక్షలు తెలుపుతున్న గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ వీఆర్వో సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం నగరంలోని ప్రజాభవన్‌లో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీఆర్వో సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు మాట్లాడుతూ... గత పాలకుల నిరంకుశ విధానాలతో సమస్త వీఆర్వోలు సర్వీస్ ప్రొటెక్షన్, పే ప్రొటెక్షన్ కోల్పోయారన్నారు. తమను నూతన గ్రామ రెవెన్యూ వ్యవస్థలోకి సమస్త వీఆర్‌ఓలను ఆప్షన్ పద్ధతిలో తీసుకుని సమస్యల పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బంక కృష్ణయ్య, శీలం నరేంద్ర ప్రసాద్, వజ్జ రామారావు, చర్ల శ్రీనివాసరావు, శ్రీనివాస్, వాంకుడోత్ వెంకన్న, వేమూరి శాంతరావు, ముత్తయ్య పాల్గొన్నారు.

**పెండింగ్ బకాయిలను చెల్లించాలి**

ఖమ్మంమయూరిసెంటర్: విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు రూ.8,300 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం సరైన సమయంలో వాటిని విడుదల చేయకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాగిణి, పూజిత, శ్రీలత, వెంకటలక్ష్మి, మనోజ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

**భట్టిని కలిసిన జిల్లా గ్రానైట్ అసోసియేషన్..**

ఖమ్మంఅర్బన్: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను జిల్లా గ్రానైట్ అసోసియేషన్ నూతన కమిటీ ఆదివారం కలిసింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూతన కమిటీ ఏర్పాటయిన విషయంను అధ్యక్షుడు పాటిబండ్ల యుగంధర్ వివరించారు. గ్రానైట్ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు, సబ్సిడీలు ఇప్పించాలని, క్వారీల అనుమతులు సులువు చేయాలని వివరించినట్లు నాయకులు తెలిపారు. ప్రధాన కార్యదర్శి కమర్తపు గోపాలరావు, కోశాధికారి మారం రెడ్డి ఎరమేశ్వరెడ్డి తదితరులు ఉన్నారు.

**డిప్యూటీ సీఎంకు ఉద్యోగ సంఘాల కృతజ్ఞతలు**

ఖమ్మం సహకారనగర్: క్లిష్ట సమయంలో డీఏ ప్రకటించటంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. నగరంలోని ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎంను కలిసిన టీఎన్జీవోస్, టీజీవోస్, ఉద్యోగ సంఘాల నాయకులు డీఏ ప్రకటించటంపై సన్మానించటంతో పాటు వచ్చే నెల 3న జరగనున్న సకల ఉద్యోగుల వన సమారాధన కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో టీజేఏసీ రాష్ట్ర బాధ్యులు దేవరకొండ సైదులు, టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్, విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ, కొమరగిరి దుర్గాప్రసాద్, తాళ్లూరి శ్రీకాంత్, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు పాల్గొన్నారు.